# పునరావాస శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

**సింగరాయకొండ పెన్ పవర్, అక్టోబర్ 14:**

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో పాకలలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. పునరావాస కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆమె చెప్పారు. కాగా, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేలా మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సర్వసన్నద్ధమై ఉన్నారని తహసిల్దారు రవికుమార్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, అవసరమైన వారిని



పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న కూడా ఉన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు



## ఇక్కడి నుండి కదలం..వదలం..!

**వీఆర్వోల తీరుపై భగ్గుమంటున్న స్థానిక ప్రజలు.**

**దీర్ఘకాలికంగా పనిచేస్తున్నారు ఇక్కడే అటు ఇటు మారారు.**

**రాజకీయ నాయకులకు సలాం కొడతారు ఇక్కడే దీర్ఘకాలికంగా ఉంటారు.**

**ఎక్కడ లోపం.? ఏమనుకుంటున్నారు.**

**కలెక్టర్ ఒక్కసారి వీఆర్వోలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి .**

**పెన్ పవర్, కంభం అక్టోబర్ 14:**

రెవెన్యూ కార్యాలయం .. మేము వదలం ..కదలం.! దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వీఆర్వోల తీరు పై స్థానిక ప్రజలు బగ్గుమంటున్నారు. అవినీతికి అడ్డు అదుపు లేదు. తాము చెప్పినదే వేదం జరిగి తీరాల్సిందే. సాధారణ బదిలీలలో కేవలం నలుగురు మాత్రమే బదిలీపై వెళ్లారు. మిగిలిన వారు స్థానిక రెవెన్యూ కార్యాలయం అంటిపెట్టుకొని కాలం గడుపుతున్నారు. రాజకీయ నాయకులకు సలాం కొడతారు ఇక్కడే దీర్ఘకాలికంగా ఉంటున్నారు. ఎక్కడ లోపం కలెక్టర్ ఒక్కసారి దృష్టి సారించండి దీర్ఘకాలికంగా పనిచేసే వారి ని బదిలీ చేయాలని సర్వత్ర ముక్తకంఠంతో కోరుతున్నారు. కంభం రెవెన్యూ కార్యాలయంలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న అనేకమంది వీఆర్వోలకు బదిలీలు లేకపోవడం నాయకులు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. అటు ఇటు మారారు కానీ బదిలీ వేటపడలేదు. రాజకీయ నాయకులకు సలాం కొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఎవరికి లాభం ఎవరికి నష్టం అవును చాలామంది విఆర్వోల వలన నష్టపోయిన వారు ఎందరో రైతులు ఇతరులు పనుల మీద వచ్చేవారు ఉన్నారు. ఫైల్ పెడితే పైసలు లేనిది ఏ ఒక్కరు పని చేసేవారు లేరు. మాయమాటలతో కాలం గడుపుతారు .అనేకమంది తమ ఆవేదన వ్యక్తం చేస్తూ తమ బాధలు వ్యక్తం చేస్తున్నారు. మేం కదలం వదలం అన్న రీతిలో తయారయ్యారు. ఎక్కడ లోపం..? ఏమనుకుంటున్నారు కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈ ప్రాంత వాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కొందరి వీఆర్వోల అవినీతిని బయట పెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి దీర్ఘకాలికంగా ఉన్న వారిపై వేటు వేయాలని కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా

# పల్లెపండుగ కార్యక్రమం

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ -రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం**

**ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది**

**రాష్ట్రంలో గత టీడీపీ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఐదేళ్లలో ఎక్కడా ఒక్క రోడ్డు నిర్మాణం కూడా జరగలేదు**

**పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 అభివృద్ధి పనులు**









**పెన్ పవర్, అక్టోబర్ 14,అద్దంకి**

గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని కొమ్మలపాడు, ఏల్చూరు గ్రామాలలో సోమవారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కూటమి నేతలతో కలిసి మంత్రి రవికుమార్ పాల్గొన్నారు. ఏల్చూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామసభలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మక విషయం అన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులను భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారని మంత్రి రవికుమార్ పేర్కొన్నారు. 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తేలప్రోలు రమేష్, మాజీ ఎంపీపీ సన్నె బోయిన ఏడుకొండలు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, సన్నె బోయిన గురుబ్రహ్మం,స్థానిక నాయకులు దుద్దేల చినగాలయ్య, దేవరపల్లి అంజిరెడ్డి, పెద్ద గాలయ్య, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# మద్యం దుకాణాల లక్కీ డిప్

**జిల్లా కలెక్టర్ ఆనంద్**





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు, అక్టోబర్ 14**

జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్భ కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న టెండరు దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. రెండు టేబుళ్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు చెప్పారు. ఒక టేబుల్ వద్ద తాను, మరొక టేబుల్ వద్ద జాయింట్ కలెక్టర్ పూర్తిగా ప్రక్రియను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872మంది టెండర్లు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కప్రాణ నష్టం కూడా జరగకూడదు

**జిల్లా కలెక్టర్ ఆదేశాలను ప్రజలు పాటించాలి -మంత్రి నారాయణ**



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 14**

రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై నెల్లూరు మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అని చెప్పారు. రాష్ట్రంలో మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో కాలులు శుభ్రం చేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల నుండి కాలువలు ద్వారా ప్రవహించే నీటిని చివరి వరకు కూడా ప్రవహించే విధంగా ఆక్రమణ లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణం నుండి ప్రవహించే కాలువలుప్రధాన కాలువలో కలిసే చోట విశాలంగా ఉండే విధంగా అడ్డుకట్టలు లేకుండా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, త్రాగునీరు, పాలు సరఫరా చేయాలని ఆయన సూచించారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిని ఇండ్లను, గృహాలను పరిశీలించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా చేయడానికి ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే విద్యుత్ సరఫరా మెరుగు పరచడానికి అవసరమైన మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే ఇతర మున్సిపాలిటీల నుండి సిబ్బందిని, వాహనాలను తెప్పించుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో వరద నీటిని తొలగించడానికి సహాయక చర్యల కోసం జెసిబి లను ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీవ్ కమిషనర్ చెన్నుడు, ప్రజా ఆరోగ్య శాఖ ఎస్.ఇ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడన ప్రభావం అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 14:**

అల్పపీడన ప్రభావ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచించారు. తీర ప్రాంత, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలనిఅన్నారు.మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళవద్దని అన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో అనేక చోట్ల పిడుగుల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలకు ఇబ్బందులు తలెత్తే ప్రాంతాల్లో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని నరేంద్ర వర్మ అన్నారు. నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి సురక్షిత ప్రాంతాలు దాటి బయటకు రావద్దని అన్నారు. అన్ని విధాల ప్రజలను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## కొమరోలు ఎంపీడీవో మస్తాన్ వలిని సన్మానించిన

# గ్రామ సచివాలయాల కార్యదర్శులు

సచివాలయాల కార్యదర్శులకు

ధన్యవాదాలు తెలిపిన ఎంపీడీవో.

మండల అభివృద్ధికి సమన్వయంగా కృషి చేద్దాం.

ఎంపీడీవో మస్తాన్ వలి.



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

కొమరోలు నూతన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలిని మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు సోమవారం ఘనంగా సన్మానించారు. కొమరోలు ఎంపీడీవో గా పనిచేస్తున్న నరసయ్యను అర్ధవీడు మండలానికి బదిలీ చేశారు. అయితే ఆయన స్థానంలో మరొక రెగ్యులర్ ఎంపీడీవోను నియమించలేదు. కొమరోలు మండల పరిషత్ కార్యాలయానికి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరుగా బదిలీపై వచ్చిన సయ్యద్ మస్తాన్ వలి కి కొమరోలు ఇన్చార్జి ఎంపీడీవో బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన కొమరోలు మండల ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు .కాగా సచివాలయాల కార్యదర్శులు సోమవారం ఉదయం కొమరోలు లోని ఎంపీడీవో కార్యాలయానికి చేరి, నూతన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా మస్తాన్ వలి గ్రామపంచాయతీ కార్యదర్శులకు ధన్యవాదాలు తెలుపుతూ ,మండల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అందరం సమైక్యంగా, సమన్వయంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు .ఆ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఈరయ్య ,కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, గ్రామ సచివాలయాల కార్యదర్శులు స్వర్ణలత, శ్రీనివాసులు, జానకి రామయ్య, అహల్య రాణి, రవీంద్రనాథ్ రెడ్డి, రాజారావు ఖాజా రహమతుల్లా తదితర గ్రామ సచివాలయాల కార్యదర్శి పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరు నైపుణ్యం కలిగి ఉండాలి -మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్14:**

బాపట్ల:సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ నైపుణ్యం కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం ప్రతి ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం కాకుమా నువారిపాలెంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎలివేట్ ఏఐ స్మార్ట్ ట్యూషన్స్ ను సోమవారం అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పై నేటి యువతకు ఎంతో శిక్షణ అవసరమని విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ కల్పించేందుకు బాపట్ల కేంద్రంగా స్టేషన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఐటీ రంగంలో దశాబ్దన్నార కాలం అనుభవం కలిగిన నిపుణుల పర్యవేక్షణలో ఎలివేట్ ఏఐ, కెనడా వారు రూపొందించిన సాఫ్ట్వేర్ ద్వారా విద్యార్థులకు చదువును పర్యవేక్షించి తగిన ప్రణాళికలతో వారిని మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానంపై మరింత నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎలివెట్ ఏఐ, స్మార్ట్ ట్యూషన్స్ అధినేత దండే యజ్ఞనారాయణ,కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, గోపాలం రఘుపతి, సింగంశెట్టి రమేష్,మానవతా సంస్థ బాపట్ల డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు,లక్కాకుల వెంకటరావు, గణేశుల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి సుకన్యను అరెస్టు చేయాలి

## బాపట్ల ఎస్పీకి ఫిర్యాదు చేసిన గిరిజన నాయకుడు గంటా సుబ్బారావు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 14:**

చీరాల డిఎస్పిని విచారణకు ఆదేశించిన బాపట్ల ఎస్పీ వేటపాలెం మండలం వినాయకపురం గ్రామంలో లక్ష్మీ సుకన్య అను ఇతర కులానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని బలవన్మరణానికి పాల్పడిన గంట శేఖర్ అను ఎస్టి కులస్తుడి కేసులో లక్ష్మీ సుకన్యను అరెస్టు చేయాలని సోమవారం బాపట్ల ఎస్పీ ని గ్రీవెన్స్ సెల్ లో బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు ఫిర్యాదు చేశారు. ఈనెల మూడవ తేదీన బలిజ కులానికి చెందిన లక్ష్మీ సుకన్య ఎస్టీ ఎరుకల కులానికి చెందిన గంట శేఖరు కులం పేరుతో దూషించి రాయితో కొట్టడం వలన భార్య వాణి ని వదిలేసి తనతోనే కాపురం చేయాలని బెదిరించటం వలన గంటా శేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గంటా శేఖర్ వేటపాలెం మండలం వినాయక పురం గ్రామానికి చెందినవాడు నెల్లూరు జిల్లా గూడూరు కు చెందిన వాణి ని 16 సంవత్సరముల క్రితం పెళ్లి చేసుకున్నాడు. వీరికి పిల్లలు లేరు అయితే వీరి ఇంటి పక్కనే ఉండే లక్ష్మీ సుకన్య అను మహిళ అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ హల్ చల్ చేసేది. ఈ క్రమంలో గంటా శేఖర్ తో లక్ష్మీ సుకన్య అక్రమ సంబంధం పెట్టుకున్నది. లక్ష్మీ సుకన్యకు బానిసైన శేఖర్ భార్యని పుట్టింటికి పంపించేశాడు. ఇటీవల మూడు నెలల క్రితం వాణి తిరిగి కాపురానికి వచ్చింది. తిరిగి రాదనుకున్న వాణి మరల కాపురానికి వచ్చేసరికి శేఖర్ పై లక్ష్మి సుకన్య కక్ష పెంచుకున్నది. చాలా రోజుల నుండి చుటి పోటి మాటలతో శేఖర్ ని తిట్ట సాగింది. ఈ క్రమంలో ఈ నెల మూడో తేదీన ఉదయం 10 గంటలకు లక్ష్మి సుకన్య శేఖర్ మోటార్ సైకిల్ ను రాళ్లతో కొట్టింది. తరువాత లక్ష్మి శేఖర్ ను రాయితో కొట్టింది. శేఖర్ కు తల వెనుక గాయమైనది. ఆ కోపంతో శేఖర్ తన మోటార్ సైకిల్ ను తగలబెట్టి కోపంతో బహిరంగంగా అవమానించేసరికి శేఖర్ ఉరివేసుకొని బలవన్మరణం చెందాడు. తరువాత నీ మొగుడుని నేను కొట్టానని ఎవరికన్నా చెప్తే నీ ఇల్లు తగలబెడతానని కొజ్జా వాళ్లతో నిన్ను చంపేస్తానని లక్ష్మీ సుకన్య శేఖర్ భార్య వాణిని బెదిరించింది. ఈ ఘటనకు దాసు మరియు కోటేశ్వరరావు ప్రత్యక్ష సాక్షులు ఈ ఘటన క్రైమ్ నెంబర్ 234/24 సెక్షన్ 194 క్రింద వేటపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. సంఘటన జరిగిన రోజే బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు గంట సుబ్బారావు ఆధ్వర్యంలో వినాయకపురం గ్రామంలో లక్ష్మీ సుకన్యను అరెస్టు చేయాలని ధర్నా చేయడం జరిగినది. అప్పుడు వేటపాలెం ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు వచ్చి వాణి కుటుంబానికి న్యాయం చేస్తామని ధర్నా విరమింప చేశారు. తరువాత ఈ కేసులో ఐపీసీ 306 ఎస్సీ ఎస్టీ ఆక్ట్ వేయాలని వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లును శేఖర్ భార్య బంధువులతో కలిసి దళిత నాయకులు నీలం నాగేంద్రరావు ఎస్ఐతో మాట్లాడారు. పోస్టుమార్టం రిపోర్టు రాగానే చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర్లు దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, గంటా సుబ్బారావు లకు హామీ ఇచ్చారు. మరలా అక్టోబర్ 14 సోమవారం లక్ష్మీ సుకన్య రాజకీయ పలుకుబడితొ కేసు మాఫీ చేసుకోవాలని పోలీసు అధికారులపై ఒత్తిడి తెస్తుందని తెలిసి జిల్లా ఎస్పీ కి గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేయడం జరిగినది. బాపట్ల ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీని ఈ కేసు విచారణ అధికారిగా నియమించారని బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు డిఎస్పి కార్యాలయం వద్ద విలేకరులకు తెలిపారు.

# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు



**తొట్టంబేడు – పెన్‌పవర్, అక్టోబరు 14**

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు తొట్టంబేడు మండలంలో తుఫాన్ పట్ల గ్రామాల్లోని రైతులు వ్యవసాయ పొలంలోకి వెళ్లి చెట్ల కింద నిలబడడం, కరెంటు స్తంభాల పక్కన ఉండటం, అదేవిధంగా పొలాల్లోకి వెళ్లినప్పుడు ఉరుములతో కూడిన పిడుగులు పడడం జరుగుతుందని, వర్షంలో ఉండడం మంచిది కాదని అదేవిధంగా తెలుగు గంగ కాలువ పొంగి పొర్లుతుండగా పిల్లలను ఇంటి నుంచి వెలుపలకు రానీయకుండా చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు కోరారు. గ్రామాల్లో ఏ విధమైన సంఘటనలు జరిగిన పోలీసు వ్యవస్థ, ఇరిగేషన్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వారు స్పందించని ఎడల గ్రామస్థాయి నాయకులకు తెలియజేసిన యెడల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని, మండల కార్యాలయ సిబ్బంది, ఎంఆర్ఓ, ఎండిఓ అందరూ అధికారులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎమైనా సమస్యలు ఉన్న మండల విలేకరులకు కూడా తెలియజేయాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ప్రజలను కోరారు. ఈ వర్షాభావంతో గ్రామాల్లో పారిశుధ్యం లోభించడంతో గ్రామ కార్యదర్శులు బ్లీచింగ్ చేయడం, పిహెచ్ సి సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టడం, సర్పంచులు ,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# ఖరీఫ్ ఈక్రాప్ నమోదు జాబితాల పరిశీలన

## గిద్దలూరు ఏడిఏ బాలాజీ నాయక్





**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 14:**

బేస్తవారిపేట మండలంలోని గలిజేరుగుళ్ళ మరియు కోనపల్లి రైతు సేవా కేంద్రాలలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మరియు మండల వ్యవసాయాధికారి జక్క మెర్సీ ఆద్వర్యం లో ఖరీఫ్ 2024 ఈ – పంట నమోదు చేసిన రైతులు జాబితాను సామూహిక తనిఖీ లను సోమవారం నిర్వహించారు. బెస్తవారిపేట మండలంలోని రైతు సేవా కేంద్రాల యందు ప్రదర్శించిన జాబితాలలో తప్పులు ఉంటే రైతులు సరిచేసుకునే విధంగా గ్రామ సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ పంట నమోదులో ఏమైనా పొరపాట్లు ఉన్నట్లు ఐతే 16 వ తేదీ లోపు రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి రాత పూర్వకంగా అర్జీ ఇచ్చి సరిచేసుకోవలసిందిగా తెలియపరచటం జరిగినది. అనంతరం గ్రామ సభ నందు వీఎఎ పఠాన్ సుభాని గ్రామ రైతుల యొక్క వివరాలు చదివి వినిపించటం జరిగినది. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ మండలం లోనీ అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ పంట సామాజిక తనిఖీ ప్రదర్శించటం జరిగినది. కావున రైతులు అందరు కూడా మీ యొక్క పేర్లు చూసుకోవాల్సిందిగా తెలియపరిచారు.గలిజేరుగుల్ల గ్రామములో కోత దశ లో ఉన్నట్టు వంటి సజ్జ పంట ను పరిశీలించటం జరిగినది. ప్రస్తుతం తుఫాన్ కారణంగా సజ్జ పంట దెబ్బతినకుండా సజ్జ పంట లో జడలు కట్టటం ద్వారా నష్టాన్ని నివారించవచ్చని రైతులకు తెలియపరచటము జరిగినది. నీరు నిలవ ఉండకుండా పొలాల నుండి నీటిని బయటకి వెళ్లేలా చూసుకోవాలని రైతులకు తెలియపరచటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ స్థాయి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మూడు బ్రాందీ షాపుల్లో ఒకటి లోకల్

## రెండు నాన్ లోకల్ వారికి

**బేస్తవారిపేట,పెన్ పవర్ 14**

బేస్తవారిపేట మండలానికి ప్రభుత్వం మూడు బ్రాందీ షాపులు కేటాయించగా బ్రాందీ షాపులో లాటరీలో పాల్గొనేందుకు 86మంది పది లక్షల రూపాయలు డిడి రూపంలో దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం ప్రకాశం జిల్లా ఒంగోలు అంబేద్కర్ భవన్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా మరియు జాయింట్ కలెక్టర్ లక్కీ డిప్ ద్వారా మద్యం షాపులను నిర్వహించారు. ఈ లక్కీ డిప్ లో బేస్తవారిపేటకు చెందిన బల్లాని సుబ్బరత్నం కు షాప్ నెంబర్156 , 157 వ నెంబర్ షాపు ఎక్కంటి సత్యనారాయణ రెడ్డి కి,158 వ నెంబర్ షాపు పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన చిరుమామిళ్ల సాంబశివరావుకు వరించాయి. 86 మందిలో వీరి ముగ్గునిఅదృష్ట వంతులుగా ప్రజలు భావిస్తున్నారు. మద్యం షాపుల దరఖాస్తుల ద్వారా బేస్తవారిపేట మండలం నుండి కోటి 72 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. నూతన మద్యం షాపులను ఆయా షాప్ యజమానులు 16వ తేదీ నుండి ప్రారంభించనున్నారు.

# అమ్మవారి కలశాన్ని వేలం ద్వారా 75వేలు దక్కించుకున్న మట్టా



**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 14:**

బేస్తవారిపేట లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా నవరాత్రులలో నిత్యం 2 రుత్వికుల ద్వారా అమ్మవారి కలశాన్ని 75 వేల రూపాయలకు మట్ట వెంకట శివకుమార్ దక్కించుకున్నారు. గత తొమ్మిది రోజులుగా ఆవాహనం పూజలు అందుకున్న కలశాన్ని వేలం పాటద్వారా 75000/-రూపాయలకు దక్కించుకున్నమట్టా వెంకట శివకుమార్ అమ్మవారి శాలలో సోమవారం నిర్వహించిన వేలంపాటలు వేలంపాటలో పాల్గొనగాగారికి ఆలయ ప్రధాన అర్చకులు అనపర్తి సుబ్రమణ్య శాస్త్రి స్వామి వేదమంత్రాలతో పూజలు చేసి అనంతరం ఆశీర్వచనం ఇచ్చారు. దేవస్థానం చైర్మన్ జక్కా కుమార్ గారి ద్వారా కలశాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 14:**

ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి అక్టోబర్ 14న సోమవారం నాడు నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూవివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి అర్జీ దారులు జిల్లా నలుమూలల నుండి ఎస్పీ నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి విచ్చేసినారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి అర్జీలను వేగవంతంగా విచారించి చట్టపరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ రోజు ఎస్పీ నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 29 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల









**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 14**

సోమవారం ఒంగోలు మండలం గుండాయిపాలెం గ్రామం, దేవరంపాడు హరిజనవాడ గ్రామం,దేవరంపాడు, బొద్దులూరివారిపాలెం గ్రామాల నందు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల నందు కోటి 40లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పల్లె పండగ పేరుతో పంచాయతీ వారోత్సవాలలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలను అనుగుణంగా, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 20 వరకు పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలను, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, పరిపాలనా యంత్రాంగాన్ని గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా ఉద్దేశించబడింది అని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏవైతే వర్క్బ శాంక్షన్ అయ్యాయో అవి పల్లెపండుగ పేరుతో అనేక కార్యక్రమాలకు అక్టోబర్ 14 నుండి 20 వరకు భూమి పూజ చేసి ప్రారంభం అవుతాయి అని అన్నారు. ఈరోజు మన ఒంగోలు నియోజకవర్గంలో 15 కోట్లు రూపాయల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరుగుతున్నది అని తెలిపారు. మన గ్రామంలో ఉపాధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమంలో జరిగింది ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైయిన్ లు ,గోకులాలు, ఉద్యాన పంటలు నీటి సంరక్షణ, వందరోజుల పని దినాలు ఏర్పాటు చేయడం ఈ పల్లె పండుగ ఉద్దేశం అన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 14:**

సోమవారం నుంచి 17వతేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అనూష విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయట తిరగవద్దని సూచించారు. తక్షణ సహాయం ఏదైనా అవసరమైతే మున్సిపల్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ 9177700267 నంబరు తెలియజేయాలని కోరారు.

# చెరువుల తూములకు మరమ్మతులు చేసిన ఇరిగేషన్ అధికారులు....



**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 14**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో సోమవారం మండలంలో వర్షాలు కురవడం ప్రారంభమయ్యాయి. చెరువులకు నీరు చేరుతుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇరిగేషన్ సూపర్వైజర్ రవి మండలంలోని బింగినపల్లి చెరువును పరిశీలించి, చెరువులోని రెండో నెంబర్ తూము పూర్తిగా దెబ్బతిని ఉండడంతో నీరు బయటకు వెళ్ళకుండా ఉండేందుకు అడ్డుకట్ట పోశారు. అదేవిధంగా చెరువులోని ఏడు తూములను పరిశీలించి చెరువులోనికి అధిక నీరు చేరినప్పుడు బయటకు వెళ్లకుండా ఉండేందుకు జెసిబి సాయంతో తూములను పూడ్చారు. పాలేరు బిట్రగుంట సప్లై ఛానల్ ద్వారా చెరువులోనికి చేరే నీటికి అక్కడక్కడ అడ్డుకట్టలు పడి ఉండడంతో వాటిని తొలగించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు ఎదుర్కోబోయే సమస్యలను గుర్తించి వెంటనే ఇరిగేషన్ అధికారులను, గ్రామస్తులను అప్రమత్తం చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణకు బిగినపల్లి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగినపల్లి గ్రామపంచాయతీ, పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల ముందు చూపుతో పట్టణ ప్రజలకు తొలగిన ఇబ్బందులు



**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 14**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీ కాళహస్తి పుర ప్రజలుఅభినందిస్తూ వున్నారు. బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఇటీవల తీసుకున్న నిర్ణయాలకు పట్టణ ప్రజలు నుంచి ప్రశంసలు వెల్లు వెత్తుతూ వున్నాయి. గత ఐదేళ్ల నుంచి పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. దీంతో ఎమ్మెల్యేగా గెలిచిన బొజ్జల సుధీర్ రెడ్డి సుమారు 50 లక్షల రూపాయలు వెచ్చించి డ్రైనేజీ కాల్వల్లో పేరుకు పోయిన చెత్త, సిల్ట్ యుద్ధప్రాతిపదికన తొలించేందుకు చర్యలు తీసుకున్నారు. దీన్ని కూడా కొన్ని వర్గాలు తప్పుపట్టారనే సమాచారం వుంది. అయినా ఇలాంటి విమర్శలను ఎమ్మెల్యే లెక్క చేయక మురికి నీటి కాల్వల్లో పేరుకుపోయిన సిల్ట్ ( మురికి ) తొలించేందుకు వెనక్కి తగ్గలేదు. ఫలితంగా నేడు కురుస్తున్న వర్షాలకు పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు ఆగకుండా సజావుగా చెంబేడు కాల్వకు చేరుతోంది. అలాగే ఏ నివాసానికి వర్షపు నీరు ఇబ్బంది కల్గించకపోవడంతో ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ వున్నారు. దీంతో ఎమ్మెల్యే తీసుకుంటున్న ప్రతీ చర్య ప్రజాపయోగంగా మారుతొందని పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎమ్మెల్యే ఈ పని చేయకుంటే కురుస్తున్న వర్షాలకు ఎక్కడ మురికి నీరు అక్కడే నిల్వ చేరి దోమలు ఉత్పత్తి పెరిగి పుర ప్రజలు పలు అంటు రోగాల బారిన పడే వారని పుర ప్రజలు అంటున్నారు. మొత్తం మీద వర్షాలురావడంతో ఎమ్మెల్యే నిర్ణయాలు భేష్ అనే ఖ్యాతిని ఎమ్మెల్యే అందుకుంటూ వున్నారు.

# ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతల విరాళం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 14**

కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి కనిగిరి నియోజకవర్గ పరిధిలోని హనుమంతులపాడు మండలం నారాయపల్లికి చెందిన బుర్రి గంగయ్య సోమవారం లక్ష రూపాయలను శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయటం సంతోషదాయకమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్టీఆర్) గుంటక వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి మాన్యాల్లో జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు

**దేవాదాయ శాఖ ఈవో గిరిరాజు నరసింహబాబు**



**పెన్ పవర్ పామూరు, అక్టోబర్ 14**

పట్టణంలోని శ్రీ వల్లీ భుజంగేశ్వరస్వామి,మదన వేణుగోపాల స్వామి దేవస్థానాలకు చెందిన భూములను ఆక్రమించుకున్న వా రిపై చర్యలు తీసుకుని, పూర్తి స్థాయిలో తిరిగి ఆ భూములను స్వాధీనం చేసు కుంటామని దేవాదాయ శాఖ ఈవో గిరిరాజు నరసింహబాబు అన్నారు. ఈ అంశంలో ప్ర భుత్వం తరపు నుండి తమ శాఖకు పూర్తి సహాయ సహకారాలను అందించేందుకు ఎ మ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సిద్ధంగా ఉన్నట్టు నరసింహబాబు పేర్కొ న్నారు.. నరసింహబాబు స్థానికమదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవోతో పాటుగా దేవస్థానం ఛైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు పసుపులేటి రఘురాం మాట్లాడుతూ దేవుని మాన్యం ఆక్రమణకు రెవిన్యూ శాఖ తప్పిదాలు ప్రధాన కారణం అని భూముల్ని ఆన్ లైన్ చేయకపోవడం ఆక్రమణల దారులకు వరంగా మారిందని, దీని వలన ఆక్రమణదారులు అమాయకులను బుట్టలో పడేసి క్రయవిక్రయాలు జరుపు తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దేవాదాయ చట్టాలు బలంగా అమల్లోకి వచ్చాఅ భూములను కొన్న అమాయకులు బలయిపోతున్నారని అన్నారు. అతి త్వరలోనే పట్టణంలోని దేవుని మాన్యాన్ని ఆక్రమించుకుని, ఏళ్ల తరబడి దుకాణాలను నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎట్టి పరిస్థితుల్లో వారి దుకాణాలను రెవిన్యూ, పోలీస్ శాఖల సహకారంతో తొలగించడం జరుగుతుందని నరసింహబాబు పేర్కొన్నారు. ఇక స్థానిక మదన వేణుగోపాలస్వామి, వల్లీ భుజంగేశ్వర స్వామి దేవస్థా నాల ఆధ్వర్యంలో దసరా వేడుకలను గ్రామ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన్నట్టు ఈవో తెలిపారు. అలాగే జూన్ లో దేవస్థానం తరపున బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దేవా లయా లకు పూర్వవైభవాన్ని తెచ్చిపెట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు, అందుకు పాలకమండలి, ప్రజల నుంచి పూర్తి సహకారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు ఈవో స్పష్టం చేశారు.

# పంచాయతీలను బలోపేతం చేయడమే పల్లె పండుగ లక్ష్యం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**ఉలవపాడు పెన్ పవర్, అక్టోబర్ 14**

పంచాయతీలలో అన్ని మౌలిక వసతులు కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం పెద్దపట్టపు పాలెం గ్రామంలో 34.86 లక్ష రూపాయలు నిధులతో నూతన సిసి రోడ్లు, చాకిచెర్ల గ్రామంలో 30.53 లక్ష రూపాయలతో సిసి రోడ్లు, మరియు చాగోల్లు గ్రామంలో 27 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వమును అధికారములోకి తీసుకువచ్చారని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కందుకూరు నియోజక వర్గంలో అన్ని పంచాయతీలకు మౌలిక వసతులు కల్పించుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉలవ పాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచ గల్లు సుబ్బారావు, ఎంపీడీవో విజయ, పంచాయతీ రాజ్ డి ఈ వెంకటేశ్వరరావు, చాకిచెర్ల, పెదపట్టపుపాలెం, చాగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లికార్జున, ఆవుల రఘు, తమ్మినేని శ్రీనివాసులు నాయకులు పేయ్యాల అశోక్, సున్నపు రామకృష్ణ, ఆవుల జయరాం, రామ్మూర్తి, వాసు, సుదర్శి సాంబయ్య సుదర్శి శీను, చేతల భాస్కరరావు కొప్పోలు రవి, కారసాల అంకపనాయుడు, వల్లూరి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, వర్ధినేని వెంకటరావు రాయపాటి మహేశ్వరరావు, కారసాల శీను కడియాల సుబ్బారావు, బిజెపి, జనసేన నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జనజీవనానికి ఇబ్బందులు లేకుండా

# ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**బ్యూరో పెన్ పవర్ నెల్లూరు, అక్టోబర్ 14**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్ట ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించి, 650మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కు రప్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. సోమశిల, కండలేరు జలశయాలకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సోమశిలకు వరద ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే 127 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులకు ఆదేశిలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని కలెక్టర్ చెప్పారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో పెన్నా రక్షణ గోడలను పరిశీలించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చామని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుర్కొనేందుకు ఇసుకబస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. పూరిళ్లలో వున్న ప్రజలు అప్రమత్తంగా వుంటూ సమీపంలోని సురక్షితమైన భవనాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వెంకటగిరిలో ఒక ఎస్‌డిఆర్ఎఫ్ బృందం, నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అందుబాటులో వున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, మరో మూడురోజులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను జయప్రదం చేయాలి

**ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు కొమరోలు మండలంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు.**

**కొమరోలు మండలంలో 2.5 0కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి.**

**పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనాలి -కొమరోలు ఎంపీడీవో మస్తాన్ వలి.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 14.**

ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా కొమరోలు మండలంలో ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు .పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల పై అవగాహన కల్పించేందుకు సోమవారం కొమరోలు లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అందులో భాగంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా కొమరోలు మండలంలో ఈనెల 16వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లుగా ,ఆ కార్యక్రమాలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని ఆయన చెప్పారు. అందువల్ల సదరు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు మండలంలోని పంచాయతీ కార్యదర్శి లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు అన్ని శాఖల అధికారులు తప్ప నిసరిగా పాల్గొనాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకంతో సమన్వయం చేసి అమలు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కొమరోలు మండల అభివృద్ధికి 2.50 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అని తెలిపారు. వాటిల్లో కొమరోలు పంచాయతీలోని కొమరోలుకు 40 లక్షలు ,గోపాన్నిపల్లెకు పది లక్షలు, పురుషోత్తం పల్లెకు పది లక్షలు, తాటిరెడ్డిపల్లికి పది లక్షలు, ముత్తురాసపపల్లెకు 30 లక్షలు, అయ్యవారిపల్లి ,మధవపల్లి, పామూరు పల్లి ,అల్లినగరం, ఎర్రగుంట్ల ,వట్టివేపమానుపల్లి ,రెడ్డి చర్ల ,గుంతపల్లి ,బొడ్డువానిపల్లి, సూరవారిపల్లి ,బాదినేనిపల్లి ,రౌతు పల్లి, నరసింహుని పల్లి ఎడమ కళ్ళు గ్రామాలకు 10 లక్షల రూపాయలు చొప్పున మంజూరయ్యాయి ఎంపీడీవో తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య, ఏపీ ఓ మహాలక్ష్మి దేవి ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఈరయ్య, పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల రంగయ్యను పరామర్శించిన దారపనేని



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 14**

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రం రెడ్డిపల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను సోమవారం పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన నాదెండ్ల రంగయ్య మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకొని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా యర్రం రెడ్డి పల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, దారపనేని కృష్ణ, మిరియం సుబ్బారాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## తుఫాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కమిషనర్ వెంకట దాసు**

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 14**



గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ప్రజల కోసం తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని నగరపంచాయతీ కమిషనర్ వెంకట దాసు సోమవారం తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో తుఫాన్ కారణంగా ప్రజలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 6303368419 నంబర్ ను సంప్రదించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసినట్టుగా కమీషనర్ వెల్లడించారు.

## రాచర్ల మండల తహసీల్దార్‌గా ఎల్.వెంకటేశ్వర్లు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 14**

రాచర్ల మండల తహసీల్దార్ గా ఎల్.వెంకటేశ్వర్లు సోమవారం పూర్తి బాధ్యత తీసుకున్నారు. గతంలో అర్థవీడు డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తు బదిలీపై రాచర్ల మండల వచ్చారు.

## అగ్నిప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తినష్టం

**సమయానికి స్పందించిన అగ్నిమాపక శాఖ**

**పలమనేరు అక్టోబరు 14,(పెన్ పవర్)**

పలమనేరు పట్టణం పాతపేట జెండా మఠం మసీదు వెనక ఓఇంట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం అగ్నిమాపక శాఖ అధికారులు అందించిన వివరాలు మేరకు,ఆరిఫ్ అనే వ్యక్తి ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని, సమాచారం అందుకొన్న వెంటనే సంఘటనా ప్రాంతాన్ని చేరుకొని మంటలను ఆర్పి వేయడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు.బాధితులు మాట్లాడుతూ.. ఇంట్లో ఉన్న వాషింగ్ మిషన్ ఫ్యాను,ఫ్రిడ్జ్,బట్టలు మరియు గృహోపకరణాలు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం ఎలా సంభవించిందో అధికారుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



# మాజీ ఎంపీపీ చిట్టెమ్మ మృతి

## నివాళులు అర్పించిన పలువురు నాయకులు







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్**
**బాపట్ల అక్టోబర్ 14**

ఎంపీపీ గా పమిడి చిట్టెమ్మ సేవలో మరువలేనివని పలువురు ప్రముఖులు కొనియాడారు. కర్లపాలెం మండల పరిధిలోని పెదగొల్లపాలెం మాజీ సర్పంచ్ పమిడి వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపీపీ పమిడి చిట్టేమ్మ మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళు లర్పించారు బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ బాపట్ల మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి ఫోన్ లో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల శంకర్ రెడ్డి బాపట్ల పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కలకోట కిషోర్ రెడ్డి కర్లపాలెం ఎంపీపీ వనజ ఇస్సాకు పలువురు నాయకులు పెద గొల్లపాలెంలోని ఆమె స్వగృహానికి చేరుకుని భౌతిక గాయం పై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఆమె హయాంలో కర్లపాలెం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుమారులు పమిడి రాధా కృష్ణ, రవీంద్రలకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. మాజీ ఎంపీపీ పమిడి చిట్టెమ్మ అంత్యక్రియలు మంగళవారం ఉదయం పెదగొల్లపాలెంలో నిర్వహించనున్నట్లు ఆమె కుమారుడు తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ రవీంద్ర తెలిపారు.

## సచివాలయం,ఆర్.బి.కే సెంటర్లకు వెళ్లే దారి మూసివేత

**ఘటన స్థలానికి వెళ్లి విచారించిన ఎంపీడీవో**





**పలమనేరు అక్టోబరు 14,(పెన్ పవర్)**

పలమనేరు ఎంపీడీవో ఖాదర్ బాషా తెలిపిన సమాచారం మేరకు, పలమనేరు రూరల్ మండలం జగమర్ల గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం సచివాలయం మరియు ఆర్.బి.కె భవనాలను సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించి ఉన్నారు.దారి సమస్యతో సచివాలయం ఆర్.బి.కే సెంటర్లకు వెళ్లే రహదారిని జగమర్ల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మూసివేయడంతో, గ్రామంలో ఇరు వర్గాలకు మధ్య తీవ్ర వాగ్వాదం ఘర్షణ వాతావరణం నెలకొని ఉందన్నారు.దీంతో సచివాలయం ఆర్.బి.కే సెంటర్లకు బీగాలు వేశారు ఉద్యోగులు. సమాచారం అందుకుని ఘటనా ప్రాంతానికి చేరుకొని ఇరు వర్గాల వాదనలను పరిశీలించాము, త్వరలోనే విచారించి సమస్యను పూర్తిగా సద్దుమణిగిస్తామని ఆయన తెలిపారు.

## అన్నక్యాంటీన్ కు రూ. 50 వేలు విరాళమిచ్చిన మాజీ సైనికులు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 14**

గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని గ్రామానికి చెందిన మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలిసి గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ 50.వేల చెక్ ను ఎమ్మెల్యే కు అందచేశారు.. అదే విధంగా ఉప్పలపాడు గ్రామానికి చెందిన యర్రం కాశిరెడ్డి అన్న క్యాంటిన్ కు ఇరవై ఐదు వేల రూపాయలు చెక్కు ద్వారా అందచేశారు.. ఈ సందర్బంగా దాతలను ఎమ్మెల్యే అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శిగా జీవి అరవింద బాధ్యతలు స్వీకరణ

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 14**

పామూరు మేయర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా జీవి అరవింద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కనిగిరి మండలం చల్లగిరేగిల గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై పామూరు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి చూపుతానని తెలిపారు. అనంతరం పంచాయతీ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# శివ శివా ఇదేం పద్ధతి... ఇదేం సంప్రదాయం...

**వివాదాస్పద నిర్ణయాలతో ఆదాయానికి గండి...**

**స్థానికులపై ఎందుకీ నిబంధనలు...**

**అవినీతి అధికారులను పట్టించుకోని అధికారులు...**



**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 14**

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎవరు అధికారులుగా వచ్చినా అసంబద్ధ... వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం వాటిని అమలు చేయడం పరిపాటిగా మారిపోయింది. కొందరు తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తే మరికొందరు అన్నీ తామే అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయంలో అన్నీ మంచి కార్యక్రమాలు జరుగుతాయని... గత వాసనలు ఉండవని అందరూ భావించారు. అయితే అందుకు విరుద్ధంగా సంప్రదాయం పేరుతో వివాదాస్పద నిర్ణయాలు... సంస్కరణల పేరుతో నిబంధనలు అమలు చేయడంలో అధికారులు విజయం సాధిస్తున్నారు. సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించాలనే నిబంధన ఎప్పటినుంచో ఉంది. అదేవిధంగా భక్తులు కూడా సంప్రదాయ దుస్తులు ధరించి రావాలనే నిబంధన పెట్టడం కూడా సబబే. అయితే అమలుకు కొంత సమయం ఇవ్వాలి. అనుకున్నదే తడవుగా అమలు చేయడం ఎంతవరకు సమంజసమో అధికారులు ఆలోచించాలి. ప్రతి ఏటా రాహు కేతు పూజల వల్ల 70 శాతానికి పైగా ఆదాయం ఆలయానికి వస్తున్నది. ఈ పూజలకు సంప్రదాయ దుస్తులు ధరించిన వారిని మాత్రమే అనుమతిస్తే ఆదాయం గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉంది. అంతేగాకుండా చెడు ప్రచారం జరిగే ప్రమాదం లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, విదేశాల నుంచి కూడా భక్తులు వచ్చి రాహు కేతు పూజలు చేయించు కుంటూ ఉంటారు. వారికి ముందుగా సమాచారం తెలియజేయాలి. అందుకు కొంత సమయాన్ని ఇవ్వాలి. ఉరుము ఉరిమినట్లు... మెరుపు మెరిసినట్లు ఆలోచన రావడం... అమలు చేయడం అసలుకే మోసం అనే విషయాన్ని అటు అధికారులు.. ఇటు ప్రభుత్వం గుర్తించాలి.స్థానిక భక్తులు ప్రతి రోజూ స్వామి అమ్మవార్లను దర్శించుకుని దిన చర్య ప్రారంభించే వారు చాలామంది ఉన్నారు. అదేవిధంగా సాయంత్రం వేళ మహిళలు కూడా భారీ సంఖ్యలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తుంటారు. స్థానికంగా ఉన్న ఆచారాలను కూడా అధికారులు గౌరవించాల్సి ఉంటుంది. నాలుగు గోపురాల నుంచి భక్తులు ఆలయంలోకి వెళుతుంటారు. గోపురాలు వద్ద ఉన్న సిబ్బంది స్థానికులను గుర్తించడం చాలా సులువు. అందరూ పిఆర్ఓ కార్యాలయానికి వెళ్లి ఆధార్ కార్డులు చూపించడం అనేది కష్టమైన పని. పి ఆర్ ఓ కార్యాలయంలో 20 మంది సిబ్బందిని నియమించినా ఆధార్ కార్డులు పరిశీలించి పంపడం అనేది కష్టమవుతుంది. ఆచరణలో అమలు కావడం సాధ్యం కాదు. ఎవరైనా.. ఏ అధికారైనా సాఫీగా జరిగిపోవాలని చూడాలి తప్ప అతిగా... వివాదాస్పదంగా ఉండాలని భావించకూడదు. నిర్ణయం తీసుకునే ముందు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలి. గత ఐదేళ్లు వైసిపి నాయకుల కనుసన్నల్లో ఆలయంలో అనేక అవకతవకలు... అవినీతి... అక్రమాలు... మితిమీరిన జోక్యం... జరగరానివన్నీ జరిగాయి. శాసనసభ్యుడు భక్తుల మనోభావాలను పట్టించుకోవాలి. ఆలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, వసూళ్లు అతిథి గృహాలను ఉచితంగా ఉపయోగించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు భక్తులకు నిబంధనలు పెట్టడం. స్థానికులపై ప్రతాపం చూపించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. తీసుకున్న నిర్ణయాలు అమలు చేయాల్సిందే అనే విధంగా వ్యవహరిస్తే భంగపాటు తప్పదని కూడా గుర్తించాలి. శివయ్య మూడో కన్ను తెరుస్తాడనే విషయాన్ని మరువకూడదు...

# మద్యం లాటరీ ప్రక్రియ ముగిసింది









**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

నూతన మద్యం పాలసీలో భాగంగా ఒంగోలు అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన మద్యం లాటరీ ప్రక్రియ ముగిసింది.లాటరీ లో పాల్గొన్న సభ్యుల సమక్షంలో సోమవారం కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారియా,జాయింట్ కలెక్టర్ఆర్ గోపాలకృష్ణ,రెండు కౌంటర్లకు చైర్మన్ లు గా ఉండి దగ్గరుండి లాటరీ వచ్చిన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.కలెక్టర్ నేతృత్వంలో కౌంటర్ 1లో ఒంగోలు, చీమకుర్తి,సింగరాయకొండ, పొదిలి,ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 80 షాపులకు,జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కౌంటర్ 2 మార్కాపురం,కనిగిరి, ఎర్రగొండపాలెం,కంభం, గిద్దలూరు,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 91 షాపులకు లాటరీ నిర్వహించారు. ఉదయం నుంచి జోరున వర్షం కురుస్తున్నప్పటికీ లాటరీ ప్రక్రియకు వచ్చే దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఉదయం 8 గంటలకు మొదలైన లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం ఒకటి 1:45 నిమిషాలకు ముగిసింది. లాటరీ ప్రక్రియను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీడియో తీసి,ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా ప్రదర్శించేలా అధికారులు ఏర్పాటు చేశారు.షాపుల వివరాలు,దరఖాస్తుదారుల పేర్లు లాటరీలోఎంపికైన వారి పేర్లను మైకుల ద్వారా అప్పటికప్పుడే ప్రకటించి అత్యంత పారదర్శకంగా నిర్వహించారు.ఒక్కో షాపు కోసం మూడు లాటరీలు తీశారు.మొదటి లాటరీలో విజేతను ఎంపిక చేశారు. రెండు మూడు లాటరీలలో రిజర్వ్ అభ్యర్థులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.లాటరీలో ఎంపికైన 171 మందిలో 15 మంది మహిళలు ఉన్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఖాజా మొహిద్దిన్ తెలిపారు. ఎంపికైన వారు లైసెన్స్ రుసుములో ఆరోవంతు చెల్లించిన అనంతరం మంగళవారం రోజున ప్రొవిజినల్ లైసెన్సులు అందజేస్తామని,బుధవారం నుంచి షాపులు ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు,అసిస్టెంట్ కమిషనర్ కే విజయ,ఆర్ డి ఓ ఆర్ శ్రీలత,డి ఆర్ ఓ కే లక్ష్మీ ప్రసన్న,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, సత్యనారాయణ, కుమార్,జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, ఏ ఎస్ పి నాగేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరికలు జారీచేసిన దొనకొండ తాహసిల్దార్



**PROCEEDINGS OF THE TAHSILDAR DONAKONDA**
**PRESENT :: SMT. B.Ramadevi, M.A.,**

**Rc.C/67 /2024** **Date : 12-10-2024**

Sub:- Cyclone Warning - Prakasam District - Donakonda Mandal - IMD Weather Bulletins Heavy Rains / Lightning Alerts and Flood Warnings etc.,-Precautionary and pre operative measures - Opening Control Room from 12-10-2024 to 18-10-2024 in Tahsildar Office, Donakonda - Staff Drafted to work in Control Room - Orders Issued.

Read:- Instructions of The District Collector, Ongole, Dt.12-10-2024

* * *

**ORDER:-**

In the read above, the District Collector, Prakasam District, Ongole is informed that there is a possibility of development of Low pressure over central part of South Bay of Bengal around 13th October and the South Coastal and Rayalaseema District shall receive wide spread moderate with isolated rainfall between 14th to 16th October,2024 and directed to open control room at Mandal level to monitor the heavy rain/flood situation from time to time.

| Sl.No. | Name of the Employee and Designation | Mobile No. | Date & Time |
|---|---|---|---|
| 1 | M.V.P.P. Sai Krishna,J.A., T.Hari Narayana,VRO | 9066377547 8008896933 | 12-10-2024 to 12-10-2024 8.00AM to 8.00PM |
| 2 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 12-10-2024 to 12-10-2024 8.00PM to 8.00AM |
| 3 | S.Venkata Narayana, J.A.C.A I.Pitchireddy,VRO | 7396171016 9491316719 | 13-10-2024 to 13-10-2024 8.00AM to 8.00PM |
| 4 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 13-10-2024 to 13-10-2024 8.00PM to 8.00AM |
| 5 | M.V.P.P. Sai Krishna. J.A., T.Hari Narayana,VRO | 9066377547 8008896933 | 14-10-2024 to 14-10-2024 8.00AM to 8.00PM |
| 6 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 14-10-2024 to 14-10-2024 8.00PM to 8.00AM |
| 7 | S.Venkata Narayana, J.A.C.A I.Pitchireddy,VRO | 7396171016 9491316719 | 15-10-2024 to 15-10-2024 8.00AM to 8.00PM |
| 8 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 15-10-2024 to 15-10-2024 8.00PM to 8.00AM |
| 9 | M.V.P.P. Sai Krishna,J.A., T.Hari Narayana,VRO | 9066377547 8008896933 | 16-10-2024 to 16-10-2024 8.00AM to 8.00PM |
| 10 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 16-10-2024 to 16-10-2024 8.00PM to 8.00AM |
| 11 | S.Venkata Narayana, J.A.C.A G. Pitchaiah, CO,Elec. | 7396171016 9542131875 | 17-10-2024 to 17-10-2024 8.00AM to 8.00PM |
| 12 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 17-10-2024 to 17-10-2024 8.00PM to 8.00AM |
| 13 | M.V.P.P. Sai Krishna,J.A., T.Hari Narayana,VRO | 9066377547 8008896933 | 18-10-2024 to 18-10-2024 8.00AM to 8.00PM |
| 14 | Sk. Baji, Sr.Asst. Sk.Mahaboob Basha, C.O. | 9966857995 9640147862 | 18-10-2024 to 18-10-2024 8.00PM to 8.00AM |

The above staff members are instructed to work at Control Room in Tahsildar Office, Donakonda and receive phone calls through and communicates the same to the higher authorities immediately for taking further follow up action in the matter. They shall obtain the rainfall data, damages if any caused to properties, human life etc.,

Any slackness in this regard will be viewed seriously.

12/10/2024
Tahsildar
Donakonda Mandal

To
All the concerned
Copy submitted to the Revenue Divisional Officer, Kanigiri
Copy submitted to the Collector & District magistrate Prakasam District, Ongole

దొనకొండ అక్టోబర్ 14: మండలంలోని

ఏపీ విపత్తుల శాఖ సమాచారం మేరకు భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటూ మండలంలోని పాడుబడ్డ బిల్డింగులు మరియు మట్టి మిద్దెలు లో ఉన్నవారు సురక్షితమైన ప్రదేశం కి వెళ్లాలంటూ ఏదైనా సమస్య వస్తే తక్షణమే టోల్ ఫ్రీ ధర పరిస్థితిని తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఇందులో భాగంగా ప్రతి రెవెన్యూ విలేజ్లలో ఆయా సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు దొనకొండ మండల తాహసిల్దార్ బి రమాదేవి తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నుంచి వచ్చిన ఆదేశాలను వివరించి వాటి అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డిసైడ్ నిర్దేశం చేశారు భారీ వర్షాల దృష్ట్యా మరో నాలుగు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాల మేరకు స్పష్టం చేశారు తీర ప్రాంత మండలాల అధికారులు పరిస్థితిని నిశ్చితంగా గమనిస్తూ ఉండాలని ఆమె అన్నారు అంతేకాకుండా గర్భిణీలు బాలింతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు చిన్నారులు వికలాంగులు వృద్ధులు బాలింతలు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు తక్షణమే తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు పునరావసం శిబిరాలకు తరలించాలని స్పష్టం చేశారు అవసరమే మందులను కూడా అందించాలని అధికారులకు తెలియజేస్తూ వాగులు వంకలు నీరు ప్రవహిస్తున్నటువంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యాసంస్థలకు సెలవు ఇవ్వడంతో విద్యార్థిని విద్యార్థులను పిల్లలను వాగులకు వంకలకు చెరువులకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడేలా చూసుకోవాలని తెలియజేశారు పరిస్థితిని ఎప్పటికప్పుడు సత్వరమే సరిచేసేలా సన్నదమై హెచ్చరికల బోర్డులు గుండ్లకమ్మ వాగు కు ఏర్పాటు చేసినట్లు అక్కడ గస్తీ నిర్వహించినట్లు తాసిల్దార్ తెలియజేశారు. ప్రమాద హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో గమనిస్తున్నామంటూ ఆమె తెలియజేశారు.


## ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

రానున్న నాలుగు రోజులు జిల్లాలో అధిక వర్షపాతం నమోదవుతుందని వాతావరణ హెచ్చరిక కేంద్రం తెలిపింది.జిల్లా అధికారులు ప్రజలకు ఎలాంటి అంటూ వ్యాధులు కలగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో టీఎంహెచ్ ఓ డాక్టర్ సురేష్ కుమార్ వైద్య అధికారులతో అత్యవసర సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు పడుతున్న సందర్భముగా అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రములలో ముందస్తుగా అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకొనవలసిన ముందు జాగ్రత్తల గురించి జిల్లా లోని అందరు వైద్య అధికారులతో సెట్ కాంఫరెన్సెస్ ద్వారా వైద్య అధికారులు,సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.వైద్య అధికారులు సిబ్బంది అందరు వారికీ నిర్దేశించిన గ్రామము,పట్టణములలోనే విధిగా నివాసముండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించి నారు. గ్రామాల్లో వారంలోపు ప్రసవము కావలసి ఉన్న గర్భిణీస్త్రీలను, వికలాంగులను వృద్ధులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుచున్న వారిని సురక్షితమైన ప్రాంతాలకు తహసీల్దార్,మండల అభివృద్ధి అధికారి సహకారంతో సురక్షితమైన ప్రాంతానికి తరలించవలసినదిగా ఆదేశించారు. అన్ని త్రాగు నీటి వనరులను క్లోరినేషన్ చేసి రికార్డ్ చేయవలసినదిగా ఆదేశించారు.అత్యవసరమైన సమయములలో 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి సత్వర అత్యవసరమైన చికిత్సను అందించాలని ఆదేశించారు.ఈ నెల 21, 22.తేదీలలో కేంద్ర ఆరోగ్య బృందం ప్రకాశం జిల్లాను సందర్శించు సందర్భముగా అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు సామజిక ఆరోగ్యకేంద్రాలు,ఏరియా,జిల్లా ఆసుపత్రులలో అమలు అవుతున్న హెచ్.యమ్.ఐ.ఎస్, యాప్.యమ.ఐ.ఎస్, మాతృ,శిశు మరణాలు కుటుంబ సంక్షేమ కార్యక్రమములు , జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమము,అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమం సంబంధిచి అందిస్తున్న సేవలకు సంబంధించిన అన్ని రిపోర్ట్స్, రికార్డ్సులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.కనుక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది అందరు పై జాతీయ కార్యక్రముల రిపోర్ట్స్, రికార్డ్సులతో సిద్ధంగా ఉండాలని డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశించారు.

## అల్లినగరంలో భక్తిశ్రద్ధలతో ముగిసిన మహబూబ్ సుభాని స్వాముల వారి గ్యార్మి ఉరుసు మహోత్సవ వేడుకలు

**కరుణించిన వరుణుడు. -ప్రశాంత వాతావరణంలో స్వాముల వారి జండాల ఊరేగింపు దర్గాలలో ఫాతెహాలు నిర్వహణ.**
**స్వాముల వారి జండాల ఊరేగింపులో కులమతాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**
**ఫాతెహాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహణ.**
**భక్తులకు సౌకర్యం కల్పించిన స్వర్గీయ షేక్ అబ్దుల్ రెహమాన్ సహకారంతో నిర్మించిన దర్గా ప్రాంగణం.**
**స్వర్గీయ షేక్ అబ్దుల్ రెహమాన్ సేవలను సహకారాన్ని అభినందించిన భక్తులు.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని మహబూబ్ సుబహాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని స్వాములవారి దర్గాలో సోమవారం గ్యార్మి ఉరుసు మహోత్సవ వేడుకలకు వర్షం కొంత ఆటంకం కలిగించినప్పటికీ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .ఆ గ్రామంలోని మహబూబ్ సుభాని స్వాములవారి దర్గాలో సోమవారం గ్యార్మి ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకులు, ఆ గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు .అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి .కొమరోలు మండలంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీనితో ఉరుసు మహోత్సవ వేడుకలకు కొంత ఆటంకం కలిగింది. అయినప్పటికీ దర్గా నిర్వాహకులు అనుకున్న సమయం లోనే ఉరుసు మహోత్సవ వేడుకలు నిర్వహించాలని నిర్వహించారు. దర్గాలో నిర్వహించే ఉరుసు మహోత్సవ వేడుకలకు ఉపయోగపడే విధంగా గత ఏడాది ఆ గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ అబ్దుల్ ఖాదర్ కుమారుడు స్వర్గీయ షేక్ అబ్దుల్ రెహమాన్ దాదాపు 3 లక్షల రూపాయల వ్యయంతో దర్గా ప్రాంగణాన్ని నిర్మించారు. సోమవారం దర్గాలో నిర్వహిస్తున్న ఉరుసు మహోత్సవ వేడుకలకు ఆ ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడింది .అదే ప్రాంగణం లేకపోయి ఉన్నట్లయితే ఉరుసు మహోత్సవ వేడుకలను వాయిదా వేయవలసి వచ్చేదని దర్గా నిర్వాహకులు భక్తులు తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి స్వాములవారి జెండాల ఊరేగింపు మేళ తాళాలు ,కనక తప్పెట్లు, బాణసంచా కాల్పులు ,ఫకీర్ల ఖసిదాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది . ఆ సమయంలో వరుణదేవుడు కరుణించాడు వర్షం లేకపోవడంతో ప్రశాంత వాతావరణంలో జండాల ఊరికి సాగింది.భక్తులు స్వామివారి జండాల ఊరేగింపులో భారీగా పాల్గొన్నారు. ఆ గ్రామంలోని మహబూబ్ సుభాని, మస్తాన్వలి దాదా పీర్ దర్గాలలో స్వాములవారి జెండాలను ప్రతిష్టించి ఫాతేహాలు నిర్వహించారు . భక్తులకు స్వాములవారి నైవేద్య ప్రసాదాన్ని పంపిణీ చేశారు .అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,గ్రామ పెద్దలు దర్గా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు .ఉరుసు మహోత్సవ వేడుకలలో ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాల కు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నాయకుని కుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి దంపతులు



**పలమనేరు అక్టోబరు 14,(పెన్ పవర్)**

నియోజకవర్గంలోని పెద్దపంజాని మండలం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రోజారెడ్డి సోదరుని కుమార్తె హారిక వివాహ వేడుకలకు సతీసమేతంగా హాజరై కాబోయే వధువును ఆశీర్వదించారు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో పెద్దపంజాని టిడిపి మండల నాయకులు రోజారెడ్డి మరియు ఆయన కుటుంబీకులు పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## స్తానిక భక్తుల స్వామి అమ్మవార్ల దర్శనం పై ఇఒ అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**మాజీ పాలకమండలి సభ్యుడు చిట్టివేలు. జయ గోపాల్**



**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 14**

శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి స్తానిక భక్తులు దర్శనం పై అనాలోచితంగా తీసుకున్నా నిర్ణయం అని మాజీ పాలకమండలి సభ్యుడు చిట్టి వేలు. జయ గోపాల్ అన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం స్తానిక భక్తులతో అనుబంధం కలిగిన దేవస్థానం అని తెలిపారు. స్తానిక భక్తులు ఉదయం సుప్రభాతం సేవ నుండి ఎనిమిదిన్నర గంటల వరకు, తిరిగి ,రాత్రి ఎనిమిది గంటల నుంచి ఏకాంత సేవకు ఎక్కువగా పట్టణం లోని ప్రజలు స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తారని,అయితే ఆలయంలో పి ఆర్ఓ ఆఫీస్ (దక్షిణ గాలిగోపురం వద్ద ఉన్న పరిపాలన భవనం )పక్కన ఉన్నదని, టౌన్ లో నుంచి వచ్చే మహిళలు,ప్రజలు రాజగోపురం వద్ద నుంచి రావడం జరుగుతుందని, ఆధార్ కార్డును పిఆర్ఓ ఆఫీస్ లో చూపించి స్లిప్పు తీసుకొని మరలా దర్శనానికి కంచు గడప దగ్గర చూపించి అది కూడా సాధారణ క్యూలో పంపించేందుకు ఏర్పాటు చేయడం అనేది స్తానిక భక్తులను అవమానించే నిర్ణయం అని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా పాలకుల పై స్తానిక భక్తులలో చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం పై అధికారులు ఆలోచించి భక్తులకు స్వామజ అమ్మవార్లను దురం చెయ్యకుండా చూడాలని కోరారు. అలాగే మన ఎమ్మెల్యే కూడా ఒకసారి ఆలోచించి ఆలయ అధికారులకు తగు అదేశాల ఇచ్చి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు

జిల్లా కలెక్టర్ ఆనంద్



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 14**

భారీ వర్షాల దృష్ట్యా మంగళవారం కూడా పాఠశాలలకు,అంగన్వాడీ లకు,జూనియర్ కాలేజీ లకు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సెలవు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు, ప్రధాన ఉపాధ్యాయులు విది విధానాలను పాటించాలని కోరారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు సెలవు ప్రకటించినట్లు తెలియజేయాలని కలెక్టర్ ఆనంద్ కోరారు.

## పులి వాహనంపై వాసవి మాతా

భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తులు





**పెన్ పవర్ పెద్ద దోర్నాల సెప్టెంబర్ 13**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమశి ఆలయంలో ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ వాసవి మాత పులి వాహనంపై ప్రతిష్టించి విక్రమ్ పబ్లికేషన్ అధినేత విజయవాడ చెందిన రావికింది శ్రీనివాస్ తొలి కొబ్బరికాయను ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుర్వీధులలో అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మహిళలుభారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతను దర్శించుకున్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ వేషాదారులతో కాళీమాత తో ఆకట్టుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపించేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు మరియు సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన

# గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

పల్లె పండుగ పల్లెల ప్రగతికి సోపానాలు -గత వైకాపా గ్రామసీమలు ,గ్రామ పంచాయితీ లను విస్మరించింది

గతంలో అభివృద్ధి కి ఆమడదూరంలో గ్రామాలు -మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

కృష్ణంశెట్టి పల్లె, కంచిపల్లె పంచాయతీలలో రూ. 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల








**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 14**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమాన్ని గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి మండలంలోని కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీలో సోమవారం ప్రారంభించారు. మొదటగా కె.ఎస్ పల్లె గ్రామ పంచాయతీలోని ఉప్పలపాడు గ్రామంలో రూ. 10 లక్షలు, అక్కలరెడ్డి పల్లె గ్రామంలో రూ.10 లక్షలు, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో రూ. 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలలో అభివృద్ధి చేసే దిశగా పల్లె పండుగ తో నేడు తొలి అడుగు పడిందన్నారు, గ్రామాల్లో ప్రజలకు కావలసిన అన్నీ మౌలిక వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గత వైసిపి పాలనలో జరిగిన నష్టాన్ని అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఇదే సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజబెత్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు, ఆమెకు టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచిపల్లె గ్రామ పంచాయతీలో రూ. 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజిబెత్, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మండల తహసిల్దార్ అంజనేయ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, హౌసింగ్ డీ.ఈ ఖదీర్ భాష, , తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం నూతన విధానం ద్వారా మద్యం దుకాణాల కేటాయింపులు పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 14:**

మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియ సోమవారం స్థానిక ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. మద్యం దుకాణాలకు అత్యధికంగా టెండర్లు రావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఒక కౌంటర్ వద్ద జిల్లా కలెక్టర్ వెంకట మురళి హాజరు కాగా అధికారులు టెండర్ బాక్స్ లను తెరిచారు. మరొక కౌంటర్ వద్ద జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ హాజరు కాగా ఎక్సైజ్ అధికారులు టెండర్ బాక్స్ లను తెరిచారు. బాపట్ల జిల్లాలో 117 దుకాణాలకు 2,149 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. అనంతరం ఒక్కొక్క దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఆమోదయోగ్యంగా, ప్రజల శ్రేయస్సును కోరుతూ మద్యం దుకాణాల కేటాయింపులలో అందరికీ సమాన అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మద్యం అందించడానికే నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఏ వ్యక్తి అయినా, ఎన్ని దరఖాస్తులు అయినా,.. ఎక్కడి నుంచి అయినా టెండర్ వేసే అవకాశం కల్పించామన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ప్రజా శ్రేయస్సు కొరకు మద్యం నూతన విధానాన్ని అమలు చేసిందన్నారు. అధికారులు, మద్యం వ్యాపారులు, మద్యం వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకమన్నారు. దరఖాస్తుదారులంతా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో సహకరించారన్నారు. అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, వ్యాపారుల సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం నూతన విధానాన్ని పక్కాగా అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

## రైతులందరూ ప్రతి పంటకు ఇ పంటనమోదు చేయించండి

సర్పంచ్ మోహనప్రియ



**ఏర్పేడు - పెన్‌పవర్, అక్టోబరు 14**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో ఇపంట నమోదు సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా సర్పంచ్ మోహనప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి గ్రామంలో రైతులు నమోదు చేయించుకున్న ఇపంట నమోదు వివరాలను అందరికీ తెలియపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనప్రియ మాట్లాడుతూ ప్రతి రైతు కూడ ప్రతి పంటకూ బాధ్యతగా ఇపంటనమోదు చేయించుకోవాలని ఏదైనా విపత్తు సంభవించిన ఇ పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం అందించేస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి గ్రామ తెదేపా నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కండక్టర్ నిజాయితీ

- లక్ష రూపాయలు విలువైన బంగారం అప్పగింత



**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 14**

ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు అల్లూరు బస్సులో శ్రీహరికోట కుమారి అనే ప్రయాణికురాలు బస్సులో తన క్యాష్ పర్సును వదలి వెళ్లారు. సదరు బస్సు కండక్టర్ యన్ వెంకయ్య గమనించి, వెంటనే ఈ విషయం డిపో మేనేజర్ కు తెలియపరిచారు. డియం ఆదేశాల మేరకు సూపరిండెంటెంట్ ( ట్రాఫిక్ ) యం రామకృష్ణ పర్సులోని ఆధారాల మేరకు ఆ ప్రయాణికురాలిని పిలిపించి, బస్సు కండక్టర్ యం వెంకయ్య మరియు ఇతర సిబ్బంది సమక్షంలో పర్సులోని దాదాపు ఒక లక్ష విలువ చేసే బంగారం మరియు మూడువేల ఆరువందల యాభై రూపాయలు నగదు ప్రయాణికురాలు కుమారికి అప్పగించారు. కండక్టర్ వెంకయ్య ను డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినందించారు.

## నాల్గవ సెమిస్టర్ నందు మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం



**పలమనేరు అక్టోబరు 14, పెన్ పవర్**

ఎస్వీ యూనివర్సిటీ 2024 సంవత్సరానికి అక్టోబరు 12వ తేదీన విడుదల చేసిన నాల్గవ సెమిస్టర్ ఫలితాలలో గంగవరం మండలం లోని మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని సోమవారం కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు.బీబీఏ నందు మహీన్ 9.33,పునీత్ కుమార్ 9.10,సంతోష్ 9.09, బిఎస్సి నందు గౌతమి 9.36,రోహిణీ 9.05, బీసీఏ నందు తనూజ 9.07,అర్చన 8.82 మరియు బీకాం నందు రక్షిత 8.84,కుసుమ 8.76,చైతన్య 8.74 జిపిఏ సాధించి కళాశాల టాపర్స్ గా నిలిచారు.అన్ని గ్రూపులలో రెండవ సంవత్సరం నాల్గవ సెమిస్టర్ నందు 210, డిస్టింగ్షన్లు 100ప్రధమ శ్రేణినందు ఉత్తీర్ణత పొందారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులను కరెస్పాన్డెంట్ తో బాటు చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అశోకరెడ్డి

**50 పడకల వైద్య శాలను 100 పడకలకు అప్గ్రేడ్ చేశాము -కానీ గత ప్రభుత్వం 40 పడకలకే పరిమితం చేసింది**

**-ఒపి నిరాశాజనకం -నూతన భవన నిర్మాణంలో అన్ని లోపాలు -వైద్య శాల నూతన భవనం చినుకు పడితే చిత్తడే -ఎమ్మెల్యే అసంతృప్తి 'అసహనం**










**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 14**

గిద్దలూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యసేవల పై రోగులను వైద్యులను అడిగి ఆరా తీశారు. ఇటీవల నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరిశీలించి నిర్మాణాల పై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 50 పడకలు ఉన్న గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలగా అప్గ్రేడ్ చేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం హయాంలో వంద పడకలు కావలసిన ప్రభుత్వ ఆసుపత్రిని కనీసం 50 పడకలగా కూడా ఉండనివ్వకుండా 40 పడకలగా మార్చడం పై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఎక్సరే సదుపాయం లేకపోవడం ల్యాబ్ లేకపోవడం ఓపి విషయం నిరాశజనకంగా ఉందన్నారు. ఆసుపత్రిలో 100 పడకల సామర్థ్యం ఉన్న అందుకు తగ్గ మెటీరియల్ ఇవ్వలేదన్నారు. అధికారులతో ఆసుపత్రి సందర్శించగా వర్షం పడితే వర్షపు నీరు లీకేజ్ లీకేజ్ అవుతుందని ఆసుపత్రికి వస్తున్న డెలివరీ కేసులు ఇక్కడే ప్రసవం చేయడం కానీ జనరల్ సర్జన్ ఐ డాక్టర్ వీళ్ళందరితో నేను మాట్లాడడం జరిగిందని వెనకబడ్డ ఈ ప్రాంతంలో ప్రజలకు సరైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా చూడాలనుకున్న కలను అందరం కలిసి నెరవేరుద్దామని అన్నారు. ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అవసరమైతే తన సొంత నిధులను ఖర్చు చేస్తానని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నూతన సూపరిటెండెంట్ గా నియమితులైన డా. ఆదాం ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.. ఈ తనిఖీలలో మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సెల్యూట్ హోమ్ గార్డ్ 764 సీతారామ్ ప్రసాద్

**పారిపోతున్న ముద్దాయిని పట్టుకున్నహోమ్ గార్డ్**

**ధైర్య సాహసాలకు ప్రశంసాపత్రం**

**హోమ్ గార్డ్ 764 సీతారామ్ ప్రసాద్ కు క్యాష్ రివార్డ్**


**హోమ్ గార్డ్ ను అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**




**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

పోలీస్ అంటే ఒక నమ్మకం, పోలీస్ అంటే ఒక భరోసా, పోలీస్ అంటే ఒక ధైర్యం, పోలీస్ అంటే రక్షణ,పోలీస్ అంటే ఒక సాహసం ఇలా చెప్పుకుంటూ పోతే పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకం అంతా ఇంత కాదు. తెలిసో తెలియకో చేసిన తప్పులతో మానసికంగా బాధపడే ఎంతోమంది ప్రజలకు పరిష్కారమార్గం చూపె మార్గదర్శిగా,అన్ని కుటుంబాలు నేరాల వైపు వెళ్లకుండా సంతోషంగా జీవించాలని కోరుకునే ఏకైక వ్యక్తి పోలీస్ బాస్.ఫ్రెండ్లీ పోలీస్.తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ వృత్తి నైపుణ్యంతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సెల్యూట్.వివరాల్లోకి వెళితే ఈనెల 13వ తేదీ సాయంత్రం కనిగిరి టౌన్‌లోని దొరువు బజార్‌లో కొండకు సమీపంలో ఉన్న అయ్యప్ప ఆలయంలో సీసీ కెమెరాను ధ్వంసం చేసి,15000 రూ విలువ కలిగిన మూడు కలశం కుండలను దొంగతనం చేసి పారిపోతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పామూరు బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ (%కస్త్ర% - 764) సీతారాం ప్రసాద్ ఘటనపై కనిగిరి ఎస్ఐకి ఫోన్‌లో విషయాన్ని తెలియజేసారు.కనిగిరి ఎస్ఐ ఆదేశాల మేరకు హోమ్ గార్డ్ సంఘటన ప్రదేశానికి చేరుకొని కొండ ఎక్కి పారిపోయేందుకు దొంగ ప్రయత్నిస్తున్నట్లు గుర్తించాడు.హోమ్ గార్డ్ కొండ ఏక్కి అతనికి ఎటువంటి హాని కలగకుండా చొక్కా ఇప్పుకుని చాకచక్యంగా అతన్ని పట్టుకొని,కొండ మీద నుండి క్రిందకు తీసుకువచ్చి,కనిగిరి పోలీస్ స్టేషన్ లో దొంగ దొంగిలించిన సొత్తును అప్పగించారు.ఈ ఘటనపై ముద్దాయి కనిగిరి టౌన్ కు చెందిన పోల అంకయ్య,(28 సం) కనిగిరి పియస్ లో %బిజీ.శ్రీం. 275/2024 ఏ/ఐ 324 (4), 331(3), 305 ఔశ్రీఐ% కేసు నమోదు చేశారు.పారిపోతున్న ముద్దాయిని విధి నిర్వహణలో ఉన్న సీతారామ్ ప్రసాద్ చాకచక్యంగా పట్టుకొని,దొంగ సొత్తును స్వాధీనం పరుచుకుని స్టేషన్ లో అప్పగించారు.హోమ్ గార్డ్ 764 సీతారాం ప్రసాద్ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్,ప్రశంసా పత్రంను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ,ఆర్ఐ సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

# దొనకొండ కరెంట్ ఆఫీస్ నందు విజయదశమి పూజలు




**దొనకొండ అక్టోబర్ 14 పెన్ పవర్**

మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ నందు ఏఈ నాగూర్ ఆదేశములతో లైన్మెన్ గిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలో అన్ని ఊర్లకు నిరంతరం కరెంటు సరఫరా ఉండాలని మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయించినారు ఈ కార్యక్రమంలో ఎల్డిసి బి నరసింహ లైన్మెన్ శ్రీనివాస నాయక్ ఇళ్ల చెరువు జేఎల్ఎం గోవిందరెడ్డి పెద్దనపాలెం జేఎల్ఎం సిహెచ్ నాగరాజు గంగదేవిపల్లి జేఎల్ఎం సిహెచ్ రమేష్ వద్దిపాడు జేఎల్ఎం శివ దొనకొండ కాంట్రాక్టర్లు లింగారెడ్డి చెంచురెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపెంట సముద్ర తీరాన్ని పరిశీలించిన కావలి ఆర్డిఓ వంశీకృష్ణ





**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 14**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల కావలిలో భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎంతటి విపత్తును అయినా దీటుగా ఎదుర్కొంటామని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కావలి మండలం తుమ్మలపెంట సముద్రతీరానికి ఆర్డిఓ వంశీకృష్ణ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు అధికారులను అలెర్ట్ చేస్తూ సముద్ర తీరా ప్రాంతాలలో పర్యటిస్తూ తుఫాన్ షెల్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబడిన దెబ్బతిన్న ఇళ్లలో ఎవరు నివాసం ఉండవద్దని సూచించారు. మత్స్యకారులు 17వ తేదీ వరకు వేటకు వెళ్లొద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ విపత్తును ఎదుర్కొంటామని అన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాముడు పల్లిపాలెం, కరేటివారిపాలెంలోని తుఫాన్ షెల్టర్ లను పరిశీలించమని అన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ తుఫాన్ షెల్టర్ లోకి వెళ్లి తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత మీ ప్రాంతాలకు వెళ్లాలని, తుఫాను ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు వెంబడి నిర్భాగ్యులుగా ఉన్న కొందరిని గుర్తించి వాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించి అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతులు పొలాల్లోకి వెళ్లి చెట్ల కింద ఉండవద్దని పిడుగుపాటు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా పాడి రైతులు కూడా తమ పశువులను చెట్ల కిందకు పంపవద్దని తెలిపారు. మండల ప్రజానీకం 17వ తేదీ వరకు భారీ వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆర్డిఓ వంశీకృష్ణ సూచించారు.

# నగరంలో పర్యటించిన కమిషనర్






**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వర్షం వలన రోడ్లపై నీరు నిలిచిన పలు ప్రాంతాల్లలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా,ట్రంక్ రోడ్ లోని రిమ్స్,డిమార్ట్ ఎదురుగ మెయిన్ రోడ్ పై వర్షపు నీరు ఉండటం అలానే అక్కడి కాలువలో సరిగా నీటిపారుదల లేకపోవటం గమనించి,నవోదయ స్కూల్ వెళ్లే దారిలో ఉన్న పురాతన కల్వర్టు ని జేసీబీ సహాయం తో తీసివేపించి నీరు కాలువల ద్వారా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకొన్నారు.గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ ముందస్తు ఆదేశాల మేరకు వర్షాలు రాకముందే ఎక్కడ ఐతే నీటిపారుదల ఇబ్బంది ఉందో,నీరు రోడ్ మీదకు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాన్ని గమనించి,వాటిని సరిచేయకుండా నిర్లక్ష్యం గా ఉన్నందుకు సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు.అలానే సంఘమిత్ర హాస్పిటల్ ఎదురుగా ఉన్న కాలువను పరిశీలించి,కాలువ మీద ఉన్న ఆక్రమణలను వెంటనే తీసివేసి కాలువలో నీరు వేగంగా పారేలాగా చర్యలు తీసుకొన్నారు.భగ్యనగర్ 1 2 3 4 లైన్లలో పర్యటించిన కమిషనర్ అక్కడ రోడ్ పైన వర్షపు నీరు ఎందుకు నిలిచి ఉన్నాయో శానిటేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకొని, అవి త్వరగా పోయే విధముగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు..హోసింగ్ బోర్డు కాలనీ రెడ్డి హాస్టల్ వెనుకన వర్షపు నీరు పోవుటకు శానిటేషన్ సిబ్బంది,ఇంజనీరింగ్ సిబ్బంది తీసుకొంటున్న చర్యలను పరిశీలించారు.,గుర్రం జాషువా కాలనీ లో గల ప్రధాన కాలువ కి ప్లాస్టిక్ మరియు చెత్త అడ్డుపడి మురుగు నీరు వర్షపు నీటితో కలిసి రోడ్ మీదకి వచ్చిన ప్రాంతం లో మేయర్ తో పర్యటించి అక్కడ వెంటనే జేసీబీ సహాయం తో అడ్డుపడిన చెత్తని వేరు చేయాలని సానిటరీ విభాగం వారికి ఆదేశాలు ఇచ్చారు.కాలువ మీద కల్వర్ట్ కోసం టెండర్లు వేసామని అక్కడికి ప్రజలకు తెలిపారు. అలానే 9 వ డివిజన్ లో గల ఇందిరమ్మ కాలనీ 5 వ లైన్ లో ని ప్రజలకి వర్షం వలన ఉన్న మురుగు నీటి ఇబ్బంది పోయేలా చర్యలు చేపడుతామని తెలిపారు.కొప్పోలు మెయిన్ రోడ్ లో ప్రధాన కాలువ కోసం వెంటనే అంచనాలను తయారుచేసి అనుమతి తీసుకొని టెండర్లను పిలవాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఆ తరువాత 60 అడుగుల రోడ్ లో గల పోతురాజు కాలువలో అడ్డుపడ్డిన చెత్తని వేరు చేస్తున్నా శానిటేషన్ వర్క్ ని మేయర్ తో కలిసి పరిశీలించి వారికీ తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా గౌరవ కమీషనర్ మాట్లాడుతూ, రాబోవు 4 రోజులలో ఒంగోలు నగరంలో భారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ శాఖ వారు సమాచారం ఇచ్చియున్నారు కనుక ప్రజలు నగరంలో ఎక్కడా కూడా వర్షపు నీరు నిల్వఉండకుండా ఉండెలా శానిటేషన్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం,టౌన్ ప్లానింగ్ విభాగం వారితో కలిసి చర్యలు తీసుకొంటున్నామని దీనికి ప్రజలు అందరు కూడా సహకరించాలని కోరారు.ఈ అత్యవసర సమయము లో ఒంగోలు నగర పాలక సంస్థ నందు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ ని ఏర్పాటు చేసామని ఈ వానల వలన ఎవరికైనా ఇబ్బంది ఉన్నట్లుఐతే నగర పాలక సంస్థ హెల్ప్ లైన్ నంబర్లు 1800 425 2858, 08592 232858 అను నంబర్లకి ఫోన్ చేసి సమస్యను తెలిపిన యెడల వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు చెపడతామని నగర ప్రజలకి సూచించారు.ఈ పర్యటనలో కమీషనర్ తో పాటు, నగర పాలక సంస్థ మేయర్,10 వ డివిజన్ కార్పొరేటర్ , 9 వ డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, సానిటరీ సూపెర్వైజర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు,సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

**తీవ్ర వర్షాలపై అధికారులకు పలు సూచనలు.**

**ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచన.**





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 14**



అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజుల నుండి వర్షాలు పడుతున్నాయి. ప్రస్తుతం అల్పపీడనం బలపడటం, అది తుఫానుగా మారే అవకాశం ఉండటం, భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మండలంలోని సముద్రతీర ప్రాంతంలో సాలిపేట గ్రామంలో ఉన్న తుఫాను పునరావాస కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. చెన్నై-నెల్లూరు మధ్య ఈ నెల 17న తుఫాన్ తీరం దాటుతుందని అంచనాల నేపథ్యంలో, ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తూ ఉండటంపై, ప్రభావిత గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. పునరావాస కేంద్రంలో జంగిల్ క్లియరెన్స్, శానిటేషన్ వంటివి చేపట్టాలన్నారు. బోట్లు, గజఈతగాళ్ల జాబితాను సిద్ధం చేసి, అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ కు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది సిద్ధముగా ఉండాలన్నారు. చెరువు కట్టలు ఎక్కడైనా బలహీనంగా ఉన్నట్లయితే ఇరిగేషన్ అధికారులు వాటికి తక్క ప్రణాళికలు రెడీ చేసుకోవాలని సూచించారు. తుఫానుగా మారిన పరిస్థితుల్లో గ్రామాల్లో ట్యాంకర్లలో మంచినీటిని అందుబాటులో పెట్టుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్, సీఐ మంగారావు, ఎస్సై వెంకటరావు, పంచాయితీ కార్యదర్శి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ని గుండెకు చేయూత

**చైతన్య ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్థిక సహాయం**



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పువర్ అక్టోబర్ 14**

ముసి ముసి నవ్వులతో కేరింతలు కొడుతు అమ్మ నాన్నలు జో కొడుతుంటే ఊ కొట్టే ఓ చిన్నారి చిరునవ్వుకు నీలినీడలు కమ్ముకున్నాయి.తల్లి ఒడిలో నిద్దరోయే ఆ చిన్నారి గుండెకు రంధ్రం పడిందన్న విషయం పేదరికంలో జీవిస్తున్నా ఆ తల్లి దండ్రుల గుండెలు పగిలిపోయే నమ్మలేని నిజంతో గుండెలు ఆగిపోయేలా రోదిస్తున్నాయి.వివరాల మేరకు మార్కాపురంకు చెందిన పెయింటింగ్ పనిచేస్తు రోజు వారి కూలిగా జీవిస్తున్నా ఈ,చెన్నయ్య కుమారుడు రాం చరణ్ గుండెకు రంధ్రం పడిన చిన్న బాలునికి వైద్య ఖర్చుల నిమిత్తం చైతన్య జ్యోతి ఫ్రెండ్ సర్కిల్ ఆర్థిక సహాయం దాతృత్వం చాటుకుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కు చెందిన ఈ. చెన్నయ్య పెయింటింగ్ కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతని కుమారుడు రామ్ చరణ్ గుండెకు రంద్రం పడిందని స్థానిక వైద్యులు తెలుపగా , గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాల యందు చికిత్స జరిపించుటకు తీసుకుని వెళ్లారు. చెన్నయ్యకు అక్కడ అయ్యే వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతొ,దాతలను సహాయం అందించమని కోరాడు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు తమకు తోచిన విధంగా రు.5,300/-లు, మరియు సభ్యులలో అన్నంరాజు మురళీకృష్ణ, ఇ. వంశీ, వి. కోటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, అదనంగా కలిపి మొత్తము రు. 7,500/-లను కుమారుని తండ్రి చెన్నయ్య ఫొన్ పే ద్వారా ఆర్థిక సహాయము అందించారు. ఈ సందర్భంగా చైతన్య ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మాట్లాడుతూ, పెయింటింగ్ వేసుకొనే ఒక కూలి వ్యక్తికి జీవనం చాలా కష్ట సాధ్యమని, అటువంటి తరుణంలో తన కుమారునికి ఇలాంటి ఇబ్బంది కలగడం చాలా దురదృష్టమని, ఇలాంటి వ్యక్తులకి అందరూ తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, అనాథలను, అర్తులను ఆదుకోవడం ఒక భగవంతుని సేవా కార్యక్రమంగా భావించి స్థానిక స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు మరియు విషయం తెలుసుకోన్న ప్రతి ఒక్కరు తమ వంతు సహాయాన్ని అందించాలని కోరారు.

# మద్యం షాపును తరలించండి...

- కోరాడ ఈశ్వరరావు
- గాల్లో ప్రభుత్వ నిభంధనలు
- మందు బాబులు అడ్డగా గ్రంథాలయ పరిసర ప్రాంతాలు



**పాచిపెంట పెన్ పవర్ అక్టోబర్ 14:**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాచిపెంట మండల కేంద్రంలో గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాపును తక్షణమే తొలగించి, గ్రంథాలయానికి నిత్యం అధ్యయనానికి వచ్చిన పాఠకులకు విద్యార్థినీ విద్యార్థులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, మహిళలకు ఇబ్బందులను తొలగించాలని, వెంటనే వైన్ షాపును వేరే ప్రాంతానికి మార్చాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో పాచిపెంట మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు డి. రాంబాబు, ఎం. సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు ఎం కృష్ణ మరియు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాపును వెంటనే తొలగించి విద్యార్థినీ విద్యార్థులకు, మేధావులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, మహిళలకు అధ్యయనానికి ఆటంకం లేకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో అధ్యయనానికి అనుకూలంగా ఉన్న గ్రంథాలయం చుట్టూ మందుబాబులు బీభత్సం వలన సారా సీసాలను, ప్యాకెట్లను, కవర్లను పడేసి ఇస్తారాజ్యంగా వ్యవహరించడం అందరికీ తెలిసిన విషయమేనని, ఇప్పటికైనా దీనిపై కలెక్టర్ స్పందించి గ్రంథాలయంకి ఎదురుగా ఉన్న వైన్ షాపును తక్షణమే తొలగించి ఆదుకోవాలని, ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు తెలియజేసిన, ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్యులు గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణికి తెలియజేసి వెంటనే వినతిపత్రం ఇచ్చిన వెంటనే కొద్దిరోజుల్లో వైన్ షాపును తొలగిస్తామని హామీ ఇచ్చిన, నేటి వరకు పట్టించుకోలేదని ఎప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాప్ ను తొలగించకపోతే ఆందోళన కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. వెంటనే వైన్ షాపును తొలగించి అందరికీ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగులు భవిష్యత్తు కోసం ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం ఆవరణను అభివృద్ధి చేయాలని కోరారు. తాసిల్దార్ స్పందించి జిల్లా అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని కోరాడ ఈశ్వరరావు తెలిపారు.

# సుమిత్రాపురంలో పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**సీతానగరం పెన్ పవర్ అక్టోబర్ 14:**ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికీ వారంరోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభం చేశారు. సితానగరం మండలంలోని సుమిత్రాపురం గ్రామంనుండి వల్లరగుడబ గ్రామంవరకు రెండు కిలోమీటర్ల పొడవున రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు,గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లోనిర్మించడం జరుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నియోజక వర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు రూపకల్పన చేసిన పల్లె పండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతువేణు గోపాలనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు, తహశీల్దార్ ప్రసన్న కుమార్, పార్వతీపురం టీడీపీ నేతలు గొట్టాపు వెంకటనాయుడు, జి చంద్రమౌళి, సీతానగరం పార్వతిపురం గరుగుబిల్లి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరకు వేలిలో ఈనెల 18వ తారీఖున జాబ్ మేళా

- 3 పేజి తరువాయి

"అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, భారత్ పే యు, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటాయి అన్నారు.

కావున జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని డాక్టర్ పి. రోహిణీ జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి తెలిపారు. మరిన్ని వివరములకు%ష్ట్రజూం://ఖఐఆజూబఅఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లేదా o91 91775 17373, 9398338105.సంప్రదించ గలరు.

# పళ్ళు పండించేందుకు రసాయనాలు లేకుండా చూడాలి

- విరివిగా కార్బైట్ వాడటం వలన రోగాలు బారిన పడుతున్న ప్రజలు
- మార్కెటింగ్ కమిటీలో ఉన్న రైపనింగ్ చాంబర్స్ ను వినియోగంలోకి తీసుకురావాలి
- పండగల్లో విపరీతంగా రసాయనాల వాడకం పై తనిఖీలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ను కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు



**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:** పళ్ళు పండించేందుకుగాను ప్రాణాంతక రసాయనాల వాడకం లేకుండా చూడాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. సోమవారం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ని కలిసి జిల్లాలో అరటి, మామిడి తదితర వాటికి కాల్షియం కార్బైట్ తదితర ప్రమాదకర రసాయనాలను వాడి కృత్రిమంగా పళ్ళు పండించి విరివిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. వాటి వలన ప్రజలు క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. అంతేగాకుండా ఉదయం అరటిపల్లును కొనుక్కొని ఇంటికి వెళితే సాయంత్రానికి ఆ పళ్ళు కుళ్లిపోతున్నాయన్నారు. రసాయనాల ద్వారా బయటికి పళ్ళు లా కనిపించిన లోపల మాత్రం పూర్తిగా పక్వానికి రాని పరిస్థితి అన్నారు. కసురు కాయలను సైతం రసాయనాలు వేసి పళ్ళుగా భ్రమ పరుస్తూ అమ్మకాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా అరటి పళ్ళు విషయంలో రసాయనాలు విరివిగా వాడుతున్నారన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మార్కెట్లో విచ్చలవిడిగా రసాయనాలు వాడిన పళ్ళును అమ్మకాలు చేస్తున్నారన్నారు. చేసేది లేక వాటిని కొనుగోలు చేసి ప్రజలు రోగాల భారిన పడుతున్నారన్నారు. పార్వతీపురం మార్కెటింగ్ కమిటీలో గతంలో రైపనింగ్ చాంబర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. వాటిలో ఆరోగ్యానికి హానికరం లేనటువంటి ఇథలీన్ ను వినియోగించి పళ్ళను పండించవచ్చున్నారు. అయితే వాటిని వినియోగించడం లేదన్నారు. రానున్న కార్తీక మాసం రోజుల్లో రసాయనాలు వినియోగించే అరటి పళ్ళు అధికంగా విక్రయించే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి తక్షణమే పార్వతీపురం పట్టణం, సాలూరు పట్టణం, పాలకొండ, వీరఘట్టం తదితర పట్టణాలతో పాటు పల్లెల్లో సైతం రసాయనాలు వినియోగించి కృత్రిమంగా పండించే పళ్ళు విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తక్షణ చర్యలకై మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.


# కొమరోలులో ఘనంగా మహబూబ్ సుభాని స్వాములవారి గ్యార్మీ ఉరుసు మహోత్సవ వేడుకలు

కొమరోలులో ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం 21వ తేదీ వాయిదా.

పట్టణ వీధులలో సాగిన గంధం స్వాముల వారి జండాల ఊరేగింపు.

మహబూబ్ సుభాని సుభాని దర్గాను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తదితరులు.

ప్రశాంత వాతావరణంలో స్వాములవారి జండాల ఊరేగింపు.



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 14**

కొమరోలు మండలం కొమరోలు లోని ఇస్లాంపేటలో గల మహబూబ్ సుభాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని దర్గాలో గ్యార్మి ఉరుసు మహోత్సవ వేడుకల సోమవారం వర్షం కొంత ఇబ్బంది కల్పించింది. కొమరోలు లో గల మహబూబ్ సుభాని స్వాములవారి గ్యార్మి ఉరుసు మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించేందుకు దర్గాల నిర్వహకులు ఆదివారం సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తి చేశారు .అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పబడిన ప్రభావంతో సోమవారం తెల్లవారుజాము నుంచి కొమరోలు మండలంలో ఒక మోస్తరు వర్షాలు ప్రారంభమయ్యాయి. దీనితో ఉరుసు మహోత్సవ వేడుకలకు కొంత ఆటంకం ఏర్పడింది. దీనితో కొమరోలు లోని మహబూబ్ సుభాని దర్గాలో నిర్వహించ తలపెట్టిన ఉరుసు వేడుకలను పాక్షికంగా నిర్వహించేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. ఆ మేరకు సోమవారం సాయంత్రం ఏడు గంటలకు స్వాముల వారి గంధంను దర్గా కు చేర్చి ఫాతిహాలు నిర్వహించడం, స్వాములవారి జెండాలను రాత్రి 9 గంటల నుంచి పట్టణ వీధులలో ఊరేగించేందుకు నిర్వహించారు. అయితే సోమవారం సాయంత్రం ఏడు గంటల నుంచి నిర్వహించ తలపెట్టిన అన్నదాన కార్యక్రమాన్ని, రాత్రి తొమ్మిది గంటల నుంచి నిర్వహించ తలపెట్టిన ఖవ్వాలి పాట కచేరిని ఈనెల 21వ తేదీకి వాయిదా వేశామని దర్గా నిర్వాహకులు ప్రకటించారు. దర్గాలో నిర్వహించిన



గంధం ఫాతెహా కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా భక్తుల అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దర్గాను సందర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మహబూబ్ సుబహాని స్వాముల వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఆ సందర్భంగా ఆలయ నిర్వహకులు ,ముస్లిం మత పెద్దలు ముత్తుముల అశోక్ రెడ్డి తోపాటు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తదితరులకు స్వాగతం పలికి సన్మానించారు .కార్యక్రమంలో కొమరోలు మండల దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .కనక తప్పెట్లు, మేళ తాళాలు ,బాణాసంచా కాల్పులతో స్వాముల వారి జండాల ఊరేగింపు నిర్వహించారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు..

## రూ.17.80 లక్షల జీవీఎంసీ అభివృద్ధి నిధులతో శంకుస్థాపన





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబరు 14** : జీవీఎంసీ 90వ వార్డ్, వినోద్ నగర్ నందు సిసి డ్రైనేజ్ లో పూడిక పేరుకుపోయి శిథిలావస్థకు చేరుకోవడం, మరియు వినోద్ నగర్ కాలనీ లోనికి ప్రవేశించి, అప్రోచ్ రోడ్ గుంతలు పడి, ప్రమాదాలు జరుగుతున్నాయని, సమస్యను స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, దీనిపై కార్పొరేటర్ స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు గణబాబుకు తెలియజేయగా ఆయన సూచన మేరకు రూ. 17.80 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, కార్యదర్శి కలిశెట్టి కానకరావు, ఏఈ.వెంకట లక్ష్మీ, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, వినోద్ నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు ఏ స్ ర్ శ్రీను, వేముల నర్సింగ్ రెడ్డి, అబ్దుల్ బషీర్, బొడ్డేపల్లి వేణు గోపాల్, యుగంటేశ్వర్ రావు, సాగి కృష్ణ మూర్తి రాజు, జోగరావు, మురళి, ధనవేణి,లత,తాడివాలస వెంకట్ రావు, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం వర్క్స్ ఇన్స్పెక్టర్లు రామ కృష్ణ, సోమేశ్, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో "బూరి కృష్ణ" అన్నదానం






**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:**
పార్వతీపురం పట్టణంలోని కొత్తవలసలో బూరి కృష్ణ పెళ్లి రోజు సందర్భంగా పార్వతీపురం వీర బ్రహ్మం విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదుల్లో..

- అలసత్వం వహించకండి కమిషనర్ శంఖబ్రత భాగ్చి
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 ఫిర్యాదులు





**విశాఖపట్నం, పెన్ పవర్, అక్టోబరు 14 :** ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకండని జిల్లా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను నగర పోలీసు కమీషనర్ కు శంఖబ్రత భాగ్చి జారీ చేశారు. ప్రతి సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఈ రోజు 58 ఫిర్యాదులు వచ్చాయి.

అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ఫిర్యాదుదారులిచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.